క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చారకొండ: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రత్యేక అధికారి ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యాదర్శి గణేష్ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

‘అమ్మ ఆదర్శ’ కమిటీ ఎన్నిక



లింగాల: మండలంలోని కోమటికుంట ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ‘అమ్మ ఆదర్శ’ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా బండారి అంజలి, కన్వీనర్‌గా అంజిలాల్, కమిటీ సభ్యులుగా విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడి బచ్చన్న, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవం

చారకొండ: మండలంలోని ఎర్రవల్లిలో శనివారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సదర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. పాడి పశువుల సంపదను కాపాడాలని వనదేవతలను వేడుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా వనానికి వెళ్లి వంటావార్పు చేసుకున్నారు. కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. సాయంకాలం పిల్లలతో ఆడిపాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

20న రాజ్యాంగ రక్షణ సభ

తాడూరు: మేడ్చల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఏప్రిల్ 20న రాజ్యాంగ రక్షణ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పర్వతాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాజ్యాంగ రక్షణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి మేడ్చల్ సభకు జనసమీకరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చింతసత్తి, కురుమూర్తి, చంద్రయ్య, మల్లేష్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

ఉప్పునుంతల: మండల సరిహద్దులోని దుందుబి వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం మండలంలోని దాసర్లపల్లి శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొమ్ము ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లెనిన్ తెలిపారు.

రైతులను విస్మరిస్తే పుట్టగతులుండవ్

కల్వకుర్తి: రైతులను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జైపాల్ యాదవ్ హెచ్చరించారు. శనివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఎదుట రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరెంటు కోతలల కారణంగా పంటలు ఎండడంతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై నిర్లక్ష్యం తగదన్నారు. రైతుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, బీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో పాటు వివిధ గ్రామాలు, మండలాల నుంచి నాయకులు హాజరయ్యారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

వెల్దండ: మండలంలోని మైసమ్మ పల్లుతండా, రాఘయపల్లితండాల్లో శనివారం కల్వకుర్తి ఎక్సైజ్‌శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ బృందాల ఆధ్వర్యంలో సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 1200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అదే విధంగా 30 లీటర్ల సారా, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐదు మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ శారద తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మురళి, అరుణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వైద్య సేవలు అందేనా?



సీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న బెడ్లు



సీహెచ్‌సీ భవనం

ఉప్పునుంతల: మండల కేంద్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ని నిర్మించడంతోపాటు ఆరు నెలల కిందట ఆస్పత్రిని ఆర్భాటంగా ప్రారంభించినా రోగులకు వైద్య సేవలు మాత్రం అందని ద్రాక్షగానే మారాయి. సీహెచ్‌సీకి అన్ని వసతులతో కూడిన అధునాతన భవనం నిర్మించి జిల్లా స్థాయిలో లేనటువంటి అన్ని విభాగాలకు సంబంధించిన పరికరాలు సమకూర్చినా డాక్టర్లను, సిబ్బందిని నియమించకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందడంలేదు. స్థానికంగా మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశించిన ఫలితం లేదు. ఇంతకుముందు మాదిరిగానే పీహెచ్‌సీ స్థాయిలోనే ఓపీ వైద్య సేవలు అందుతున్నాయి. డిప్యూటేషన్‌పై ఒక డాక్టర్‌ను, ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించి వంతుకు గంతేసినట్లు ఆస్పత్రిని కొనసాగిస్తున్నారు. సీహెచ్‌సీని ప్రారంభించిన నాటి నుంచి సంబంధిత పర్యవేక్షణ చేయాల్సిన సూపరింటెండెంట్ ఒక్కసారి కూడా సీహెచ్‌సీని సందర్శించకపోవడం అధికారుల పనితీరుకు అద్దంపడుతోంది.

రూ. 5.80 కోట్లతో సీహెచ్‌సీ..

టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీగా కొనసాగిన చంద్రశేఖర్‌రెడ్డి చొరవతో ఆయన స్వంత ఊరైనా ఉప్పునుంతలకు సీహెచ్‌సీని మంజూరు చేయించారు. తెలంగాణా ప్రభుత్వం వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వార ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి 2018 సెప్టెంబర్ నెలలో జీఓ నంబర్ 145 ద్వారా ఉప్పునుంతల పీహెచ్‌సీని సీహెచ్‌సీగా స్థాయి పెంపునకు ఉత్తర్వులు జారీచేశారు. 30 పడకల సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)గా స్థాయి పెంచడానికి రూ. 5,80 కోట్లతో పనులు చేపట్టడానికి పరిపాలన అనుమతులు మంజూరీ చేశారు. వాటిలో కొత్త ఆస్పత్రి భవన నిర్మాణానికి రూ. 3,80 కోట్లు, పరికరాల కొనుగోలుకు రూ. 95 లక్షలు, డాక్టర్లు, సిబ్బంది జీత భత్యాల కోసం రూ. 1.05 కోట్లు మంజూరీ చేస్తూ ఉత్తర్వూలు జారీ అయ్యాయి. నాలుగేళ్లపాటు సాగదీసీ ఆస్పత్రి భవనాన్ని మాత్రం నిర్మించి గతేదాది అక్టోబర్‌లో ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించారు. డెంటల్, చిన్న పిల్లల తదితర అన్ని విభాగాలకు సంబంధించి ఏడు మంది డాక్టర్లు ఉండాల్సిన సీహెచ్‌సీలో ఒక్క డాక్టర్‌ను కూడా నియమించలేదు. డిప్యూటేషన్‌పై ఒక డాక్టర్‌ను మరో ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించడంతో వారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్తున్నారు. డెంటల్, ఎక్స్‌రే తదితర అన్ని విభాగాలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉన్నాయి. పెద్దాస్పత్రిలో సరిపడ వైద్యులను నియమించపోతే కోట్లు ఖర్చుచేసి ఆస్పత్రిని నిర్మించి పరికరాలు సమకూర్చినా ఏమాత్రం ఫలితం ఉండదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

వైద్యుల నియామకం చేపట్టలేదు

డాక్టర్ల రిక్రూట్‌మెంట్ లేక పోవడంతో కొత్తగా ఏర్పాటుచేసిన సీహెచ్‌సీలలో డాక్టర్లు, ఇతర సిబ్బంది నియామకం చేపట్టలేదు. ఒక డాక్టర్, ఇద్దరు స్టాఫ్‌నర్సులు డిప్యూటేషన్‌పై సీహెచ్‌సీలో విధులు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా పీహెచ్‌సీలో ఉన్న ఇద్దరు డాక్టర్లలో ఒక మహిళా డాక్టర్ సెలవుపై వెళ్లడంతో ఒక డాక్టర్ మాత్రమే ఉన్నారు. హోమియోపతి డాక్టర్ ఇటీవల సెలవుపై వెళ్లారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

– డాక్టర్ తారాసింగ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ

సీహెచ్‌సీలోనే పీహెచ్‌సీ సేవలు

సీహెచ్‌సీ కోసం నిర్మించిన భవనంలోనే ప్రస్తుతం పీహెచ్‌సీని కొనసాగిస్తున్నారు. పీహెచ్‌సీలో హోమియోపతి డాక్టర్‌తోపాటు మొత్తం ముగ్గురు డాక్టర్లు ఉండగా వారిలో ఒక మహిళా డాక్టరు మెటర్నటీ సెలవులో ఉండగా మరో మహిళా డాక్టర్ ఇటీవల సెలవుపై వెళ్లారు. ఉన్న ఒక డాక్టర్ అందుబాటులో ఉండటంలేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఒక వేళ డాక్టర్ వచ్చినా కొంతసేపు ఆస్పత్రిలో ఉండి వెళ్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారిగా ఆస్పత్రికి వచ్చే రోగులకు స్టాఫ్ నర్సులు వారి స్థాయిలో వైద్య సేవలు అందించి పంపిస్తున్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



కల్వకుర్తిలో బీజేపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలకు హాజరైన నాయకులు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు నర్సింహ ఎగురవేశారు. దుర్గా ప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని 101 బూత్‌స్థాయిలో సీనియర్ నాయకులు మోహన్, వెంకటేష్, శ్రీనివాసులు సన్మానించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ, రేణయ్య, రవీందర్, జగదీష్‌గౌడ్, రాజు, అనంతచారి పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో బీజేపీ కార్యవర్గ సభ్యుడు వెంకటనారాయణ జెండాను ఆవిష్కరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సత్యం, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండంలోని చంద్రాయన్‌పల్లిలో గ్రామ నాయకులు బీజేపీ జెండా ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రజలకు నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, బాల్‌చంద్రి, కిరణ్, తదితరులు ఉన్నారు.



అచ్చంపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

వెల్దండ: మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎదుట బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు జంగయ్యయాదవ్, కృష్ణారెడ్డి, తంబాలు, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న నాయకులు

తెలకపల్లి: క్రీడలు మానసికోల్లాసం కలుగుతుందని బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో గత నెల 29వ తేదీ నుంచి కొనసాగుతున్న క్రికెట్ ప్రిమియర్ లీగ్ సీజన్–2 క్రీడాపోటీలు శనివారం ముగిశాయి. విజేతగా తెలకపల్లికి చెందిన రాయల్ కింగ్స్ జట్టు, రన్నర్‌గా క్యాపిటల్స్ జట్టు నిలిచాయి. విజేతకు రూ.30వేలు నగదును దాత పోల్‌దాసు రాము సమకూర్చారు. రన్నర్ జట్టుకు ఎంపీపీ రూ.15వేలు సమకూర్చారు. ముఖ్య అతిథిగా భరత్‌కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడా స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. మాజీ ఉపసర్పంచ్ నరహరి, ఎంపీటీసీ సభ్యులు రమేష్, బాబుసాగర్, చోటెమియా, అర్గనైజర్స్ బారిగారి లక్ష్మణ్, హర్షద్‌రాజు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు మోక్షమెప్పుడో?



వెల్దండ మండలం బైరాపూర్-చంద్రాయన్‌పల్లి రోడ్డు

- వర్షకాలంలో తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

వెల్దండ: మండలంలో పలు గ్రామాలకు వెళ్లేందుకు బీటీ రోడ్లు లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉన్న రోడ్లు కూడా గుంతలమయంగా ఉండటంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం రోడ్డు సౌకర్యం లేని గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వర్షకాలంలో విద్యార్థులకు సైతం తిప్పలు తప్పడం లేదు. మండలంలోని ఆయా గ్రామాలకు బీటీరోడ్లు మంజూరు కోసం ఏళ్లుగా పాలకులు నేటికి బీటీరోడ్లకు మోక్షం మాత్రం దక్కడం లేదు. ఉన్న రోడ్లకు మరమ్మతు లేక కంకర తేలింది. ఈ రోడ్లపై ద్విచక్రవాహనాలు సైతం వెళ్లేందుకు వెనకడుగు వేస్తున్నారు. వర్షకాలంలో రోడ్లపై గుంతలు పడి నీరు ఉండడంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడ్డారు.

బీటీరోడ్లకు నోచుకోక..

మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి బీటీరోడ్లు లేకపోవడంతో వివిధ పనుల కోసం మండలానికి వెళ్లడానికి ప్రజలు, విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అజిలాపూర్- బైరాపూర్ గ్రామాల మధ్య గత వర్ష కాలంలో రోడ్డు కొట్టుకుపోయింది. మండలానికి చివరగా ఉండడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదు. బీటీరోడ్డు లేక బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు. రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండలం మీదుగా వెల్దండకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. దాదాపు దాదాపుగా 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని పలువురు వాపోయారు.



వెల్దండ మండలం పెద్దాపూర్- కలిమిరాళ్లతండా గ్రామాల మధ్య ఉన్న రోడ్డు

- బైరాపూర్-చంద్రాయన్‌పల్లి గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించలేదు. రెండు మండలాలను కలుపుతున్న ఈ గ్రామాల రోడ్డు పరిస్థితి దారుణంగా ఉంది. ఉమ్మడి వెల్దండ మండలంలో ఉన్నప్పటికి బైరాపూర్, చంద్రాయన్‌పల్లి, గోకారం గ్రామాలు కలుపుకొని ఉన్న రోడ్డు 30 ఏళ్లగా బీటీ రోడ్డుకోసం ఎదురుచూస్తున్నారు.
- పోతేపల్లి–కొట్ర గ్రామాల రోడ్డు కంకర తేలింది. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదు.
- కుప్పగండ్ల-కంటోనిపల్లి-వెల్దండ మండల కేంద్రానికి బీటీరోడ్డు నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారు. దాదాపుగా 30 ఏళ్లగా సమస్య అలాగే ఉంది.
- పెద్దాపూర్- కలిమిరాళ్లతండా రోడ్డు అధ్వానంగా ఉంది. వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు.
- పోతేపల్లి- ఎంజీ కాలనీతండాలో మధ్య ఉన్న రోడ్డు వర్షకాలంలో బురదమయంగా మారుతోంది. రోడ్డు కోతకు గురికావడంతో బస్సు సౌకర్యం నిలిపివేశారు. దీంతో విద్యార్థులు కల్వకుర్తి మీదుగా వెల్దండకు చేరుకుంటున్నారు.
- వెల్దండ-రాచూర్ గ్రామాల రోడ్డు దారుణంగా ఉంది. తాత్కాలిక మరమ్మతు చేసి వదిలేస్తారు. విద్యార్థులు చదువుకునేందుకు మండల కేంద్రానికి వచ్చేందుకు కల్వకుర్తి మీదుగా వెళ్తున్నారు. బీటీరోడ్డు నిర్మించాలని 20 ఏళ్లగా ఎదురుచూస్తున్నారు.

కాలినడకన వెళ్తున్నాం



పెద్దాపూర్–కలిమిరాళ్లతండా రోడ్డు కంకర తేలింది. ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పెద్దాపూర్, కల్వకుర్తి, ఆమనగల్లు పట్టణాలకు కాలినడకన వెళ్తున్నాం. ఇప్పటికైనా ఉన్నత అధికారులు సమస్యను పరిష్కరించాలి. –మల్లేష్, పెద్దాపూర్

ఏళ్లుగా ఎదురుచూపులు



బీటీరోడ్డు కోసం దాదాపుగా 30 ఏళ్లగా గ్రామస్తులు ఎదురుచూస్తున్నాం. గతంలో అజిలాపూర్, బైరాపూర్, చంద్రాయన్‌పల్లి, గోకారం మీదుగా బీటీరోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాని ఇప్పటికి అమలు కావడం లేదు. –జంగయ్య, బైరాపూర్

పనులు ప్రారంభించాం

ప్రస్తుతం బైరాపూర్-కుందారంతండా, నారాయణపూర్‌తండా, కొట్ర రోడ్డుల, సిలోనిబండతండా రోడ్లకు టెండర్లు వేశాం. పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన రోడ్లకు నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తాం. –మహేందర్, ఇన్‌చార్జ్ పీఆర్‌ఏఈ, వెల్దండ

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

వంగూరు: మండలంలోని కొండారెడ్డిపల్లి, ఉల్పర, అన్నారం, నిజాంబాద్, సర్వారెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఏపీఎం చంద్రయ్య ప్రారంభించారు. ఏగ్రేడ్ వరిధాన్యానికి రూ.2,203, బీ గ్రేడ్‌కు రూ.2,183లు మద్దతు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఓ తనూజారాజు, ఏఈఓ ప్రవీణ్‌కుమార్, మార్కెట్ సభ్యులు అర్చన, సరిత, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకలపై సన్నాహక సమావేశం



చర్చిస్తున్న గ్రామస్తులు

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కేదారేశ్వరాలయంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలపై శనివారం ఆలయం ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది మొదటిసారి నిర్వహించే రథోత్సవం వేడుకల్లో భాగంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు, కోలాటాలు తదితర పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. గ్రామస్తుల సహకారంతో ఈనెల 16 నుంచి 19వ వరకు నాలుగు రోజులపాటు నిర్వహించే వేడుకల్లో అందరు భాగస్వామ్యం చేద్దామని నిర్ణయించారు. సమావేశంలో గ్రామస్తులు కొత్త పెద్ద జంగిరెడ్డి, చిన్న జంగిరెడ్డి, కట్టా అనంతరెడ్డి, సూరం నారాయణరెడ్డి, సూరం వెంకట్‌రెడ్డి, షణ్ముకరెడ్డి, కృష్ణయ్య, శేఖర్‌గౌడ్, కట్టా నారాయణరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శేఖరాచారి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

రణధివేకు ఘన నివాళి



నాగర్‌కర్నూల్‌లో రణధివేకు నివాళులర్పిస్తున్న నాయకులు



రణధివే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఈశ్వర్

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో బీటీ రణధివర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు రణధివే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రైల్వే, ఓడరేవులు, బట్టల మిల్లులో పనిచేసే కార్మికులందరిని రణదివే ఏకం చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, వెంకటస్వామి, రామస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, బాలస్వామి, బావనయ్య, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండంలోని కల్వకోల్‌లో రణధివే వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఐటీయూ నాయకులు ఈశ్వర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ రణధివే కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి పనిగంటలను కార్మికులకు తగ్గించేలా కృషి చేశారని గుర్తుచేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కార్మికుల పక్షాన పోరాడుదామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దశరథం, ఆశావర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు కళావతి, రమణమ్మ, జ్యోతి, లక్ష్మి, దేవమ్మ, సురేష్, మాధవి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట బీటీ రణధివే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రణదివే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి సమస్యలు పరిష్కరించిన ఘనత రణధివేకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో హనుమంతు, తిమ్మస్వామి, గోవిందమ్మ, వసంత, వెంకటమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న ఆంజనేయులు తదితరులు

కల్వకుర్తిరూరల్: గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలోని కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

ఉపాధి కూలీలతో టిఫిన్ బైటెక్

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సమీపంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కృష్ణగౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ధర్మాచారి, వెంకటయ్య, శ్రీనివాసులు, తదితర కూలీలు పాల్గొన్నారు.



ముచ్చర్లపల్లిలో పాల్గొన్న నాయకులు

ఊర్కొండ: మండలంలోని ముచ్చర్లపల్లిలో బీజేపీ నాయకులు టిఫిన్ బైటెక్ నిర్వహించారు. జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, రాంరెడ్డి, శివరాంరెడ్డి హాజరై మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, పరశురాములు, కార్యదర్శి శివుడు, బీజేవైఎం నాయకులు శివశంకర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బ్రహ్మాచారి, అర్జున్ రెడ్డి, రవీందర్, సీనియర్ నాయకులు సందీప్ కుమార్, జంగయ్య, శివకుమార్, రాములు, మేస్త్రి ఆంజనేయులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కొల్లాపూర్ నుంచి సభకు బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు



లింగాల మండలం అప్పాయిపల్లి నుంచి తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కొల్లాపూర్: తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభకు శనివారం కొల్లాపూర్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో బయలుదేరారు. వార్డుల వారీగా వాహనాలను ఏర్పాటు చేశారు. స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని సుద్దకల్, తర్నికల్, తోటపల్లి, కురుమిద్ద, మార్చాల, తదితర గ్రామాల నుంచి సభకు వాహనాల్లో తరలివెళ్లారు.

పెద్దకొత్తపల్లి: తుక్కుగూడ సభకు బయలుదేరిన వారిలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, మండల అధ్యక్షుడు తగిలికృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, తగిలి బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్, వెంకటేశ్వర్‌రెడ్డిలు ఉన్నారు.

చారకొండ: మండలంలో కేంద్రంతో పాటు మండలంలోని జూపల్లి, చంద్రాయన్‌పల్లి, గోకారం, తుర్కపల్లి, సిర్సనగండ్ల, తిమ్మాయిపల్లి గ్రామాల నుంచి తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, నాయకులు ముస్తఫా, సిరాజ్, దేవేందర్, మల్లయ్య, వెంకటయ్య గౌడ్, భగవాన్, లక్ష్మయ్య, యూసూఫ్ తదితరులు ఉన్నారు.

లింగాల: మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఆర్టీసీ బస్సులలో తరలివెళ్లారు.

తాడూరు: మండల కేంద్రంలో జెడ్పీటీసీ రోహిణి, ఎంపీటీసీ రేణుక మాట్లాడుతూ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు జనుంపల్లి, తీగలపల్లి, పస్పుల గుడ్యావాల్యానాయక్‌తండా ప్రజలు వెళ్లారు. అబ్దుల్‌కరీం, గాజుల వెంకటస్వామి, మిద్దెరామకృష్ణ, అది శరత్, చామంతి రాజు, జేసీబీ తిరుపతయ్య, కిట్టి, బాబు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్, పెంట్లవెల్లి, కొండూరు, గోపులాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు చేశారు. మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, డబ్బ గోవిందు, కొట్టం కురుమయ్య, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, బాలరాజు, కురుమయ్యలు పాల్గొన్నారు.

వెల్దండ: సభకు బయలుదేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, నాయకులు భూపతిరెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్‌యాదవ్, ఎర్రశ్రీనుముదిరాజ్, పర్వత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణముదిరాజ్, పోలేరాజు, పుల్లయ్య, తదితరులు ఉన్నారు.